31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు : 8

## మంత్రి అడ్లూరికి ముక్కోటి ఆహ్వానం



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 19 :** ధర్మపురి శ్రీలక్ష్మీ నరసిం హ స్వామి ఆలయంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు, వేదపండితులు అర్చకులతో కలిసి ఆహ్వానం పత్రిక అందజేశారు. అనంతరం మంత్రి అడ్లూరిని శేష వస్త్రంతో సన్మానించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవి 'oదర్ సభ్యులు బొల్లారం పోచయ్య, స్థంభం కాడి గణేష్, గుడ్ల రవీందర్, సంబెట తిరుపతి, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు, అర్ఛకులు నంబి నరసింహ మూర్తి, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు సంగనభట్ల దినేష్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బయటికి ధీమా.. లోలోపల గుబులు!!

**• హుజూరాబాద్ నియోజకవర్గంలో "పంచాయతీ" ఫలితాలపై నేతల మనోగతమిదేనా? ఏకపక్షంగా రాని ఫలితాలు • భవిష్యత్తుపై ఆలోచనలో నేతలు**


పాడి కౌశిక్ రెడ్డి


వొడితల ప్రణవ్


ఈటల రాజేందర్

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్లో నియోజకవర్గంలో పంచాయతీ పోరు ముగిసింది. కానీ ఏ రాజకీయ పార్టీకి ఏకపక్షంగా అనుకూల ఫలితాలు రాకపోవడంతో పార్టీ నేతల్లో బయటికి ధీమాగా కనిపిస్తున్నా.. లోపల మాత్రం ఫలితాలు నేతల గుండెల్లో గుబులుపుట్టిస్తున్నాయి. ఐతే ఫలితాలను ఎవరికి వారే సానుకూలంగా మలచుకునే సంతృప్తి పడి సమర్థించుకున్నప్పటికీ వ్యక్తిగతంగా మాత్రం ఏదో వెలితి, అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో ఐదు మండలాలు, 107 గ్రామాలుండగా బి ఆర్ ఎస్ కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ కు వొడితల ప్రణవ్, బీజేపీకి మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మొత్తం 107 గ్రామాల్లో బిఆర్ఎస్ 35, కాంగ్రెస్ 30, బీజేపీ 24 స్థానాలు, ఇండిపెండెంట్లు 18 గెలుచుకున్నారు.

**ఆధిక్యం ఉంది.. కానీ ఇంకా ఎందుకు రాలేదు? : గులాబీలో అంతర్మధనం**

నియోజకవర్గంలో అత్యధికంగా 35 స్థానాలు వచ్చాయని తమకు గులాబీ పార్టీ భావిస్తోంది. పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ క్యాడర్ ను కాపాడుకున్నామని, తమ బలాన్ని ఫలితాలు చూపించాయని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే.. ఈ ఫలితం తక్కువే అని చెప్పాలి. సహజంగానే అధికారంలో ఉన్న పార్టీలవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో మొగ్గ ఉంటుందని, అయినా తాము గట్టి ప్రయత్నం చేశామని ఆ పార్టీ నేతలు చెప్తున్నారు. హుజురాబాద్, ఇల్లందకుంట రెండు మండలాలు మినహాయిస్తే.. కమలాపూర్, వీణవంక, జమ్మికుంట మండలాల్లో గులాబీ పార్టీ ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించినవిధంగా మెజారిటీ బి ఆర్ ఎస్ కు వచ్చింది. అయినా కనీసం 70 శాతం గ్రామాల్లో ఎందుకు పాగా వేయలేక పోయాం? అన్న అసంతృప్తి ఆ పార్టీ నేతల్లో కనిపిస్తోంది.

**కాంగ్రెస్ మదిలో ఇదేనా?**

తెలుగుదేశం ఆవిరావేం, బి ఆర్ ఎస్ ఆవిరావేం నుండి అంటే సుమారు 40 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ పెద్దగా ప్రాతినిధ్యం ఏనాడూ లభించలేదు. సర్పంచ్ ఎన్నికల్లో మొదటిసారి చెప్పుకోదగ్గ స్థాయిలో 30 స్థానాలు వచ్చాయి. దీంతో తమకు క్షేత్ర స్థాయిలో మొదటిసారి స్థానం దొరికిందని ఆ పార్టీ శ్రేణులు సంతృప్తి పడుతున్నాయి. ఇది తమకు రాబోయే కాలంలో పార్టీ విస్తరణకు, బలం పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని భావిస్తున్నాయి. హుజురాబాద్, ఇల్లందకుంట మండలాల్లో మాత్రం కాంగ్రెస్ ఎక్కువ స్థానాలు గెలుచుకుంది.

**బీజేపీ బలమెంత?**

బీజేపీ 24 సర్పంచ్ స్థానాలు గెలుచుకుంది. గతంతో పోలిస్తే.. ఇది రికార్డే. ఇన్ని సర్పంచ్ స్థానాలు నియోజకవర్గంలో ఆ పార్టీకి ఏనాడూ రాలేదు. ఐతే.. ఈటల రాజేందర్ అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని ప్రయత్నం చేసి.. స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేసినా.. అనుకున్న లెవల్లో సీట్లు రాలేదు. మరోవైపు కేంద్రమంత్రి బండి సంజయ్ వర్గం తీరుతో.. ఈటలకు అనుకున్నంత ఫ్రీ హ్యాండ్ లభించలేదు. దీంతో పార్టీ భవిష్యత్తుపై అనుమానాలు ఆ పార్టీ నేతలను వెంటాడుతున్నాయి.

**ఇండిపెండెంట్లు ఎటువైపు?**

పంచాయతీ ఎన్నికల్లో తటస్తులు కూడా 18 మంది గెలిచారు. ఐతే.. ఇందులో కొందరిని చేర్చుకుని తమ బలాన్ని పెంచుకోవాలని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. సహజంగానే తటస్తులు అధికార పార్టీ వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది. ఏదేమైనా.. హుజురాబాద్ నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన భిన్న ఫలితాలపై బహిరంగంగా ఆయా పార్టీలు నేతలు ధీమాగా ఉన్నప్పటికీ.. రాబోయే కాలంలో జరిగే పంచాయతీరాజ్, మున్సిపల్, సింగిల్ విండో ఎన్నికలపై ఎదుర్కొనేందుకు గట్టిగానే ప్రయత్నం చేయాల్సిఉంటుందనే అంశాన్ని చెప్పకనే చెప్తున్నాయి.

## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి






**-ధర్మపురి పట్టణానికి మాస్టర్ ప్లాన్.. -గోదావరి పుష్కరాల ప్రణాళికపై ప్రాథమికంగా సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**చురకలు విలేఖరి,ధర్మపురి, డిసెంబర్, 19 :** జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారు లను ఆదేశించారు.ఈ సందర్భంగా పుష్క రాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని పుష్కరా లపై కలిసి చేపట్టిన ప్రాథమిక సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికా రులను ఆదేశించారు.పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొ ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరిం చేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాం టి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో -2లో

### ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు లేవనెత్తిన

## సమస్యలు పరిష్కరించబడతాయి

**రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి పెద్దపల్లి జిల్లా), డిసెంబర్ 19 :** ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమాన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర?oలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు.రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు.ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ డిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన ఆటో యూనియన్ నాయకులు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 19 :** కమాన్‌పూర్ ఆటో యూనియన్ నాయకులు శుక్రవారం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఇటీవల ఎన్నికల్లో రంగు సత్యనారాయణ గౌడ్ సర్పంచ్ గా గెల్పొందారు.దీంతో ఆటో యూనియన్ నాయకులు మండల కేంద్రంలో ఆయనను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఏదైనా ఆటో యూనియన్ సమస్యలు ఉన్నాచో తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మట్ట నరసయ్య కాసరవి జంగాపల్లి తిరుపతి సుంచు శ్రీనివాస్ రెబల్ జంగ సతీష్ రమేష్ సత్తిరాం తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి....** జులై 23వ తేదీ నుంచి ప్రారం భం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారు లను ఆదేశించారు.జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ప్రాంతాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు.ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , డిపివో రఘువరన్, ఆర్డీవో మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, రేవంత్, జిల్లా సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హరివరాసనం స్వామి విశ్వమోహనం

### -హరిదధీశ్వరం ఆరాధ్యపాదుకమ్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ డిసెంబర్ 19 :** హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో పంచకోటి సంతోష్ గురుస్వామి 18వ పడి సందర్భంగా శుక్రవారం రాత్రి ఘనంగా దివ్య మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కన్నన్ దురై రాజు, కే వెంకట్రావు, ఉపేందర్ గురుస్వాముల ఆధ్వర్యంలో ఈ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్దలతో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. కన్య స్వాములు అయ్యప్ప స్వామిని పేటతుళ్ళితో స్వామి శరణం అయ్యప్ప... శరణం శరణం అయ్యప్ప అంటూ పేట తుళ్లి ఆడి పాడారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పదునెట్టంబడినీ సంతోష్ గురుస్వామి వెలిగించారు. స్వాముల శరణు ఘోషతో పులకించిపోయారు. రంగ రంగ వైభవంగా దివ్య మహా పడిపూజ కార్యక్రమాన్నికి అయ్యప్ప భక్తులు, ఇతర భక్తులు హాజరయ్యారు.

# బార్ కౌన్సిల్‌కు పంపించండి

### -న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తా...

### -బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 19 :** న్యాయవాదుల సంక్షేమానికి అందుబాటులలో ఉంటూ కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలు వెంకట రాజ్ కుమార్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన అయన రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాకు చెందిన న్యాయవాది వామన్ రావు దంపతుల హత్య, రాష్ట్రంలో పలు ప్రాంతాలలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. తనను గెలిపిస్తే న్యాయవాద రక్షణ చట్టం కొరకు న్యాయవాదులను కలుపుకొని పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. .సంక్షేమ నిధి ద్వారా న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న డెత్ బెనిఫిట్ ను రూ 10 లక్షల నుండి రూ 20 లక్షలకు పెంపుదలకు కృషి చేస్తానని అన్నారు. న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, మరియు హెల్త్ కార్డు లేని వారికి నూతన న్యాయవాదులకు కొత్త కార్డులు వచ్చేందుకు, 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైద్రాబాద్ తగిన వసతులతో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. జిల్లాల పరిధిలో 41 సి ఆర్ పి సి తో న్యాయవాధులకు ఆరిధకంగా నష్టం ఉన్నందున దాని సవరణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై ఒత్తిడి తెస్తానని, బార్ కౌన్సిల్ సభ్యులుగా గెలిచేందుకు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపటి అరుణ్, వైస్ ప్రెసిడెంట్ నూతన శ్రీనివాస్, సీనియర్ వెంకటేశ్వరావు, గూడూరు సత్యనారాయణ రెడ్డి, ముక్కెర రాజు, గోస్కుల శ్రీనివాస్, నల్ల భూమి రెడ్డి, కేసరి శేషయ్య, మొలుగూరు సదయ్య, కంకణాల అమరేందర్ రెడ్డి, ఆడెపు లింగయ్య, కామని సమ్మయ్య, ములుగు కొండయ్య, మట్ట తిరుపతి, కోడికట్ల మురళి, మధుబాబు, మంచికట్ల శ్రీని వాస్ జూనియర్ న్యాయవాదులు వేంకట కుమార్, విక్రమ్, వంశీ, హరికృష్ణ, హరిహారన్, బండి రమేష్, బండి రవీం దర్, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, ఆకుల శ్రీనివాస్ ఎం. మౌనిక, వి.మాధవి, దివ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# సత్తెక్కపల్లిలో అయ్యప్ప పడిపుజ







జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం లోనీ సత్తెక్కపల్లి గ్రామంలో శుక్రవారం అయ్యప్పస్వామి పడిపుజ కన్నెస్వాములు కట్ట భుమేశ్వర్,కట్ట పవన్ ల స్వగృహంలో పడిపుజను చేసుకోగ అర్చకులు వంగల మారుతి చారి కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎలిగే టీ రమేష్,అంకతి భరత్ కుమార్,బసెట్టి హరిష్,చింత లవకుమార్,శ్రీ రామెజి ప్రవిణ్, బెజ్జరపు రాధకృష్ణ,అరె రమేష్, పుప్పాల రాజేష్,సోమ నరేంధర్, తాటి కోండ రామకృష్ణ,ఎనగందుల ఉదయ్, కోరుట్ల రాజు,సజ్జలపు శ్యాం సుందర్, బోబ్బిలి రాజశేఖర్,తాటికొండ రణదిర్, జిందం విష్ణు,కోటగిరి తిరుమల చారి, తాటీకోండ జయకృష్ణ,ఎలగందుల అఖిల్,జఢల మహేష్, ముక్క భరత్,జిల్లా సాయి,చెపురి రాము,పడిగెల నరేంధర్, పత్తిపాక దామెధర్ అయ్యప్ప స్వామి దీక్ష పరులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.










# పెన్షనర్లకు ప్రభుత్వ హామీలను నెరవేర్చాలి

**-టీ.పీ.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 19 :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం టీ.పి.సి.ఏ.ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో పెన్షన్ నిబంధనలు-ప్రయోజ నాలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి ఇంకా అందని ప్రయోజనాలు,పెండింగ్ బకాయిలపై చర్చించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వెంటనే పెండింగ్ బకాయిలు క్లియర్ చేయాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని ,మెరుగైన ఫీట్మెంట్ తో పీ ఆర్.సీ.మంజూరు చేయాలన్నారు .వృద్ధాప్యంలో పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత రెడ్డి,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పి.అశోక్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులు వేల్పుల ప్రకాష్ రావు,కె.సత్యనారాయణ, ఎమ్.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు అరిగెల విజయలక్ష్మి, బొబ్బాటి కరుణ,దిండిగాల విఠల్,జిల్లా,డివిజన్, వివిధ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షునిగా సంకోజి వెంకటరమణ



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 19 :** జగిత్యాల పట్టణ శ్రీ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా నాలుగో సారి ఏకగ్రీవంగా సంకోజి వెంకట రమణ ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో అందరి సభ్యుల ఏకగ్రీవ తీర్మాణంతో రమణను ఎన్నుకోవడం జరిగిందని, ఆయన నిస్వార్థ సేవకు ఇది నిదర్శనమని జిల్లా అధ్యక్షుడు టి.వి. సత్యం తెలిపారు. జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టివి.సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు నిరంజనచారి, పడకండి ఆనందం, గాజోజు శ్యాంసుందర్, కుంబోజు నారాయణ, పెగడపల్లి శ్రీను, రంబోజు నారాయణ, పడకండి నరహరి, కోరుగంటి రాము, జిల్లా మహిళా అధ్యక్షురాలు గాజోజు రాధా, సంకోజు లక్ష్మి, మరియు పెద్ద ఎత్తున మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## రెండో సాధారణ ఎన్నికలు విజయవంతం

**-జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యకు సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్,డిసెంబర్ 19 :** గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా అదనపు జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యను ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా సాగేందుకు ఆయన అందించిన సమర్థ నాయకత్వం, మార్గదర్శకత్వానికి గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారుల సమన్వయం, బాధ్యతాయుత విధి నిర్వహణ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మాతా శిశు మరణాలు జరగకుండా

## వైద్యాధికారులు జాగ్రత్త వహించాలి



**-ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలి**

**-జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి**

**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 19 :** ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్తలున్నారని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని, అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. శుక్ర వారం పెగడపల్లి పిహెచ్సిని డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గర్భిణీ మహిళలకు సేవలు ఏవిదంగా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు పది రకాల పరీక్షలు చేయించుకునేలా ఆరోగ్య కార్యకర్తలు చూడాలని, ,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆశవర్కర్, ఏ ఎన్ ఎం ,సూపర్వైజర్ ల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గర్భిణీ స్త్రీలను, ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం అన్ని రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరేష్, పి హెచ్ సి ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర విద్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**-జిల్లా విద్యాధికారి కె. రాముచే ఆవిష్కరణ**




**చురకలు విలేఖరి,జగిత్యాల,డిసెంబర్, 19 :** ఈ నెల 28,29 తేదీలలో జనగామలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న విద్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి కె.రాము ఆవిష్కరించారు.కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.జిల్లాను విద్య శాఖలో అన్నింటిలో ముందు నిలపాలన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్,కార్యదర్శులు శ్రీధర్,బల్ల సత్యనారాయణ, నరేష్, రవి కుమార్, నాగరాజు, తిరుపతి,జయంత్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇరు గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచులకు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 19 :** మెట్‌పల్లి మండల ఆత్మకూర్ ఆత్మనగర్ ఇరుగ్రామాల్లో ఇటీవలే జరిగిన మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన తాజా సర్పంచులు చిట్యాల రాజారాం, చిలినేరి విజయ విజయ్, ఉపసర్పంచులు కసాడి తిరుపతి,సంపంగి యమున మైసరెడ్డి లను శుక్రవారం విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు.అనంతరం తాజా సర్పంచులు మాట్లాడుతూ ఇరు గ్రామాల వారికీ తమ వంతుగా గ్రామ అభివృద్ధికై కృషి చేస్తామని, అందరం కలసికట్టుగా కలసికట్టు పార్టీలకు అతీతంగా పనులు చేసుకుందామని తెలిపారు. ఇరు గ్రామాల విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 19 :** కోరుట్ల పట్టణ జామే మస్జిద్ నూతన కమిటీ కార్యవర్గం ఇటీవలే ఎన్నిక కాగా శుక్రవారం కోరుట్ల మైనారిటీ వెల్ఫేర్ అసోసియె స్టేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. జామే మస్జిద్ నూతన కమిటీ అధ్యక్షులుగా మొహమ్మద్ మసి ఉద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎం.ఏ. ఆఫ్రోస్ గౌతం బీడీ అధినేత బీడీ న్యూస్ కాంట్రాక్టర్, కార్యదర్శిగా ఎం.ఏ. నయీముద్దీన్, జాయింట్ సెక్రటరీలుగా ఎం.ఏ. మొఖిద్, కోశాధికారి ఎం ఏ అక్రమ్, సహాయ కొ శాధికారి ఎం.ఏ. బషీర్ ను సన్మానించారు.ఈ సందర్భంగా జామే మస్జిద్ అధ్యక్షులు మొహమ్మద్ మసి ఉద్దీన్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జామే మస్జిద్ కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు ప్రభుత్వానికి సహకరించాలి

**-గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి**
**-బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రలోభాలకు లొంగకండి**
**-ప్రభుత్వంలో చేరండి**
**బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపూర్ సర్పంచ్ దోమ్మాటి నరసయ్య**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 19 :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రభుత్వానికి సహకరించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ పూర్ సర్పంచ్ దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఉపసర్పంచులను వార్డు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచిగా నూతనంగా ఎన్నికైన దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసి మండలంలో సర్పంచ్లగా గెలుపొందిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన పిలుపు నిచ్చారు.పదవుల కోసం పోటీ పడినం గెలిచినం ఇప్పుడు జరగాల్సింది గ్రామ అభివృద్ధి కాబట్టి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలన్న, అవసరమున్న చోట సిసి రోడ్లు వేయాలన్న కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలన్న అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అవసరం కాబట్టి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆయన పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని వారి చిల్లర వేషాలను పక్కనపెట్టి ఐదు సంవత్సరాల్లో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటే మనకు ఒక మంచి పేరు వస్తుందని ప్రలోభాల కులోను కాకుండా ప్రభుత్వానికి సహకరించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రెండు సంవత్స రాల కాలంలో ఒకవైపు అభివృద్ధిని మరోవైపు సంక్షేమ పథకాలను చూసి ప్రజలు డబ్బులకు మద్యానికి లొంగ కుండా మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 12మంది సర్పంచులను ఉప సర్పంచ్లను వార్డు సభ్యులను గెలిపించి నారని ఆయన గుర్తు చేశారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను మా దృష్టికి తెచ్చినట్లయితే రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి ద్వారా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావుల ద్వారా పనులన్నీ పూర్తిచేద్దా మన్నారు.సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గానికి రెండవ విడత మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 3600 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని అవి ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసి ఇల్లు లేని వారిఅందరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించిఇద్దామన్నారు.రైతుల కోసం అవసరం ఉన్న పొలాలకు రోడ్లు మంజూరి ఇప్పిద్దామన్నారు. గెలు పొందిన సర్పంచు ఉపసర్పంచ్ వార్డు సభ్యులందరికీ ఆయన కృతజ్ఞత లు తెలిపారు,సర్పంచ్‌లుగా గెలు పొందిన దొమ్మాటి నరసయ్యను గోగూరి బాపురెడ్డిని మేడిపల్లి జ్యోతి దేవానందం ను మామిళ్ల క్రిషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైన నేత్తట్ల లస్మయ్యను, వెంకటరెడ్డి ని, సిర్రం నాగరాజు యాదవ్‌ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడ విజయ్ రెడ్డి,సూడిది రాజేందర్,నంది కిషన్,నేవూరి రవీందర్ రెడ్డి,గుర్రం రాములు,బండారి బాల్రెడ్డి,సిరిపురం మహేందర్,లాల్ మహ్మద్,లక్ష్మణ్, మూర్తి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపురం నరేందర్, గుడ్ల శ్రీనివాస్ వార్డుసభ్యులు చెరుకు ఏల్లయ్య యాదవ్,అంతేర్పుల గోపాల్, సిరిపురం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్జనపల్లిలో మెరిసిన మరో విద్యా కుసుమం

**-పారిశుధ్య కార్మికుని కొడుకు గ్రూప్ 3కి ఎంపిక**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 19 :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికుడు అయిన గుడిసె చంద్రయ్య - ఎల్లవ్వ దంపతుల రెండవ కుమారుడు రంజిత్ కుమార్ నిన్న వెలువడిన గ్రూప్ 3 ఫలితాల్లో విజయం సాధించారు. గ్రూప్ 3 లో ట్రెజరరీ లో సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యాడు. రంజిత్ కుమార్ ప్రాథమిక విద్యాను మరియు పదవ తరగతిని గర్జనపల్లిలోని ZPHSలో చదివాడు.మరియు ఇంటర్ంబీటెక్ IIIT బాసరలో విద్యనభ్యసించాడు, తర్వాత కరీంనగర్, హైదరాబాద్ లోని ఎస్సీ స్టడీ సర్కిల్ లో కోచింగ్ తీసుకొని గ్రూప్ 3 కి ఎంపిక అయ్యాడు. తండ్రి ఒకవైపు గ్రామ పంచాయతీలో పారిశు ధ్య కార్మికుని గా మరో పక్క తల్లి కూలిపని చేస్తూ జీవిస్తున్నారు. వారు పడుతున్న కష్టాన్ని చూసి చలించి కసితో చదివి ఈ ఉద్యోగం సాధించాను అని రంజిత్ కుమార్ తెలిపారు.ఈ విజయం పట్ల గ్రామస్తులు,బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ హర్షం వ్యక్తం చేశారు.

# కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కొట్టిన అసియా

**-మైనారిటీ గురుకుల విద్యార్థిని అసియాకు మంత్రి సురేఖ అభినందన**

**చురకలు ప్రతినిధి,వరంగల్ డిసెంబర్ 19 :** తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియడంతో రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శు క్రవారం సదరు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్ళి అసియాను అభినందించారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా, మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు. తమిళనాడులోని చెన్నై అక్టోబర్ 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయి నట్టు తెలిపారు. అయితే, తెలంగాణకు



సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుం డటం విశేశమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు. అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.

## ఆమె కళ్ళు సజీవం..



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 19 :** మరణించిన ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించి ఆమె నేత్రాలు సజీవమయ్యాయి.పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బోడగుట్ట పల్లి, కన్నాల గ్రామానికి చెందిన ముత్యాల రాయ నరసమ్మ అనారోగ్యంతో మరణించగా , సదాశయ ఫౌండేషన్ పాలకుర్తి మండలం అధ్యక్షులు ప ృథ్వీరాజ్ నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో ఎల్విపిటెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు లింగయ్య జయలక్ష్మి, మనుమలు మనుమరాండ్లు చంద్రశేఖర్ నిరోష, మహేందర్ మాన్విత , సురేందర్ స్రవంతి, సుమలత శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మినర్సయ్య, ప్రతినిధులు చింతకింది కనకయ్య,బొడ్డుపల్లి లక్ష్మణ్, పుప్పాల దయానంద్, కలవేని శ్రీనివాస్, ముత్యాల కనకయ్య, ఉదయ్ కుమార్,శేఖర్, సంతోష్, నవీన్ నేత్రదాతకు నివాళులు అర్పించగా, సమాజ హితం కాంక్షించి నేత్రదానం చేసిన కుటుంబానికి జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు,జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## ఘనంగా పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 19 :** వీణవంక మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డిపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందరరేగా మాట్లాడుతూ.. ఎంతో మంది నిరుపేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తున్నారు. అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జెల మొగిలయ్య, తిప్పని ప్రశాంత్ గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు మ్యడగోని భరత్ యార కుమార స్వామి, అంబాల శ్రావణ్, మిడిదొడ్డి సాయిరామ్, మిడిదొడ్డి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ దంపతులకు శివపరాశక్తి పీఠాధిపతి ఆశీర్వాదాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 19 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ సర్పంచ్‌గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇల్లందుల గీతా శ్రీనివాస్ రెడ్డిలు విజయం సాధించగా ఆ దంపతులను గ్రామానికి చెందిన శివ పరాశక్తి పీఠం పీఠాదిపతి మనోహర్ రాజుగురుజీ పద్మా దంపతులు ఆశీర్వదించి శుభాభినందనలు తెలిపారు.వారికి స్వామి వారి చిత్రపటం ఫోటోతో పాటు ప్రసాదాలు అందించారు.

# ప్రజలే అజేయులు..! ఓటరు ఎప్పుడైనా సరే న్యాయం, ధర్మం వైపే

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 19 :** ఎన్నికల్లో డబ్బు, బీరు, బిర్యానీలు ప్రభావం చూపుతాయని చాలా మంది నమ్ముతుంటారు. ఇదే సమయంలో ప్రతీ ఒక్కరూ ఓటర్లను తప్పుబడుతుంటారు. నిజానికి ఓటరు ఎప్పుడైనా సరే న్యాయం, ధర్మం వైపే ఉంటారని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో .నిరూపించి తమ నిజాయితీ ని చాటు కొని తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి వారిని దారితప్పిస్తుంటారు. ఇవన్నీ చేసి ఓటరు అమ్ముడు పోయాడని ఓటర్లను నిందిస్తుంటారు. ప్రత్యర్థుల మీద చేసే అసత్యపు ప్రచారాలు కొన్నిసార్లు ఓటర్లు నమ్మేలా ఉంటాయి. అలాంటి సందర్భాలో ఓటర్లు కొంత కన్ఫ్యూజ్ అవుతారు తప్ప చాలా వరకు న్యాయంగానే ఉంటాడు.

**ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే...**

మా మండలానికి 10 కిలోమీటర్ల దూరంలో రాజన్న సిరిసిల్లా జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చూసిన తర్వాత ఓటర్లు



ఎంత నిజాయితీపరులు అన్నది చూడొచ్చు. గంభీరావుపేట లో చదువుకున్నవారు ఎక్కువ మంది ఉంటారు. ఉద్యోగస్తులు వందల్లో ఉన్నారు. మేజర్ పంచాయతీ కూడా. చేయాల్సివస్తే మున్సిపల్ కూడా ఎప్పుడో చేయొచ్చు. అందరు "సార్" అని పిలుచుకునే మల్లుగారి నర్సయ్య గౌడ్ అనే విద్యావంతుడు ఆ ఊరులో జరిగే ఎన్నికల్లో నిలబడితే చాలు నయా పైసా ఖర్చు లేకుండా గెలుస్తుంటారు. మొన్నటి ఎన్నికల్లో నర్సయ్య సార్ భార్య పద్మ 2,500 మెజారిటీతో సర్పంచ్ గా గెలిచింది. పొలైన ఓట్లలో దాదాపు 75 శాతం ఓట్లు వచ్చాయి. ఏ రాజకీయ పార్టీ సపోర్టు లేకుండా, కేవలం మోడల్ బ్యాలెట్ పత్రాలు ముద్రించి, మరే రకమైన ఖర్చులు లేకుండా సర్పంచ్ గా విజయం



సాధించింది. నర్సయ్య సార్ ఉన్నత విద్యావంతుడు. అప్పట్లో ప్రైవేటు విద్యాలయాన్ని స్థాపించి వేలాది మందిని తీర్చిదిద్దాడు. అక్కడి ప్రభుత్వ కాలేజీలో అప్పట్లో అంటే నాకు తెలిసి రెండు మూడు దశాబ్దాల కిందట రోజు ఒకటి రెండు క్లాసులు చెప్పేవాడు. అప్పటి స్టూడెంట్స్ ఇప్పుడు పెద్దవాళ్ళు అయిపోయారు. వాళ్ళు, వాళ్ళ పిల్లలు కూడా సార్ శిష్యులే. అయితే నర్సయ్య సార్, ఆయన భార్య పద్మ సర్పంచ్ గా, జెడ్పీటీసీ గా పనిచేశారు. ప్రతీ ఎన్నికల్లోనూ ఖర్చు లేకుండా గెలుస్తున్నారు. ఇదెలా సాధ్యం అని అనుకోవచ్చు. నిత్యం ప్రజల మధ్యన ఉండడం, ఎవరికి అపద ఉన్న వెళ్లి నేనున్నాను అనే భరోసా ఇవ్వడం, అందరితోనే నవ్వుతూ మాట్లాడ్డం... ఇవే ఆయన విజయరహస్యం.అంతేకాకుండా అమ్మ ఆనాద వ ృద్ధాశ్రామాన్ని నెలకొల్పి ఎంతో మంది వ ృద్ధులకు చేయుతనిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.వృద్ధులకు అన్నీ తానై సేవలు చేస్తూ ఎన్నో అవార్డులు పొందారు.దాంతో గ్రామస్తుల గుండెల్లో గూడు కట్టుకున్న నర్సయ్య సారుకు అక్కడ ఎదురు లేకుండా పోయింది.మొన్నటి ఎన్నికల్లో ప్రత్యర్థులు లక్షలు నీళ్లలా ఖర్చు చేశారు. నర్సయ్య సార్ మాత్రం చిల్లిగవ్వ పెట్టలేదు. ఇంటింటికీ తిరిగి చేతులు జోడించి నమస్కరించడం తప్పా.అందుకే ప్రజలు అజేయులు అంటాను. నర్సయ్య దగ్గర నేను చదువుకోలేదు కానీ నేను కూడా సార్ అనే పిలుస్తాను. గౌరవిస్తాను.

**ఇట్లు**
**బండారి బాల్ రెడ్డి**
**చురకలు**
**ప్రతినిధి**
**ఎల్లారెడ్డి పేట**

# ఎమ్మెల్యేలు.."గులాబీ" మీటింగ్‌కు రండి

**-పార్టీ మారకుంటే మీ నిజాయితీ నిరూపించుకోండి**
**-బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్) : బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లోకి వెళ్లిన పదిమంది ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో చేరలేదని ప్రగల్భాలు పలకడం ప్రజలను మోసం చేయడమేనని బి ఆర్ ఎస్ సీనియర్ నేత, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్



బండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు పార్టీ మారకుంటే ఈనెల 21న తెలంగాణ భవన్లో జరిగే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ ఆత్మను తామే వంచించు కుంటున్నారని, ఎమ్మెల్యే స్థానాల్లో ఉన్న నాయకులు నిజాన్ని ధైర్యంగా చెప్పలేకపోతున్నారని ఇందుకు సిగ్గుపడాలని అన్నారు. సాధారణ వ్యక్తులు కూడా అబద్దాలాడరని, కానీ ఎమ్మెల్యే స్థానంలో ఉన్న వ్యక్తులు అబద్ధాలు చెప్తుంటే చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అవహేళన చేశారు. వారికి నిజాన్ని నిర్భయంగా ఒప్పుకునే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. తమను గెలిపించిన ప్రజలను మోసం చేస్తూ పార్టీ మారి స్పీకర్ విచారణ సమయంలో దొంగ మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గెలవాలని ఆయన సవాల్ విసిరారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని రకాల పదవులు అనుభవించి కష్టకాలంలో పార్టీని వదిలివెళ్లడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఫిరాయింపు ఎమ్మెల్యేలులకు నీతి నిజాయితీ ఉంటే బిఆర్ఎస్ సమావేశానికి హాజరుకావాలని అన్నారు. హాజరు కాకపోతే మాజీ ప్రజా ప్రతినిధులుగా మిగిలిపోతారని, ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబడతారని, భవిష్యత్తులో తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని బండ శ్రీనివాస్ హెచ్చరించారు.

# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**ఆలయాలలో భక్తుల సందడి,నాలుగవపార్శం వివరించిన అర్చకులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ ,తిమ్మాపూర్,యామాపూర్,వేములకుర్తి ఇబ్రహీంపట్నం , వర్షకొండ ,డబ్బా, కోమటి కొండాపూర్,ఇబ్రహింపట్నం గ్రామాలలో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నయి.శుక్రవారం



4 వరోజు సందర్భంగా అర్చకులు మార్గలి ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల విశిష్టతతో కూడిన నాలుగోవ పార్శం ను చక్కగా చదివి భక్తుల తాత్పర్యం వివరించారు. అనంతరం భక్తులకు ప్రత్యేక అర్చనలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయాల్లో భక్తులు మహిళలు అధిక



సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి,గోద రంగనాయకులను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అర్చకులు కమిటీ సభ్యులు, భక్తులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 19 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో ముస్లింలు నూతన సర్పంచును శుక్రవారం ఘనంగా సన్మానించుకున్నారు. అంతర్గాం మండల్ జామా మసీదులో టిటిఎస్ అంతర్గాం సర్పంచ్‌గా గెలిచిన ఆంగోతు రవికుమార్‌కి మరియు రెండవ వార్డ్ నెంబర్ అనిల్ రెడ్డికి మరియు కోళ్ల సంతోష్‌కి అంతర్గాం మండల్ ముస్లిం సోదరులు అందరూ కలిసి అంతర్గం జామా మసీదులో అంతర్గం సర్పంచ్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఎల్లప్పుడూ టిటిఎస్ అంతర్గం గ్రామ ముస్లిం సోదరులందరికీ ఎలాంటి పని అయినా మైనార్టీకి సంబంధించిన అన్ని పనులుచేస్తానని హామీ ఇచ్చారు.ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో అంతర్గాం ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరుక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



**చురకలు ప్రతినిధి,వరంగల్ డిసెంబర్ 19 :** పుష్య అమావాస్య సందర్భంగా పోర్టు రోడ్ శివశక్తి వినాయక మందిరం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేరుక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సామాజిక న్యాయ వేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ తెలిపారు.శుక్రవారం రోజున గుడి ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెరుక సంఘం జిల్లా ముఖ్యులు చింతం యాదగిరి,హేమా, వినోద్,వసంత,వివేక్,లలిత,రాజ్యం చిన్నోజు దేవేందర్ గండి నాగరాజు, బొల్లం భరత్,పొన్నం అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో సాధారణ ఎన్నికలు విజయవంతం

**-జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యకు సన్మానం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ,డిసెంబర్ 19 :** గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా అదనపు జిల్లా ఎన్నికల అధికారి వీరబుచ్చయ్యను ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా సాగేందుకు ఆయన అందించిన సమర్థ నాయకత్వం, మార్గదర్శకత్వానికి గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారుల సమన్వయం, బాధ్యతాయుత విధి నిర్వహణ ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రభావిత గ్రామాల నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**-కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 19 :** సింగరేణి ప్రభావిత గ్రామాల యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి అని కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు తెలిపారు.రామగుండం బొగ్గుగని ప్రజాభి ప్రాయ సేకరణలో భాగంగా శు క్రవారం రామగిరి మండలంలోని సెంటినరీకాలనీ జేవీన్టీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ వారు ప్రతి వరి కొనుగోలు కేంద్రానికి సిఎస్ఆర్ నిధులనుండి 200 వడ్లపై కప్పే కవర్లను అందజేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఐకెపి సెంటర్ వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని



పేర్కొన్నారు. కమాన్ పూర్ ఏఎంసి ప్రాంతంలో 42 ప్రభావిత గ్రామాలు ఉన్నాయని ఆయాగ్రామాలకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు సి ఎస్ ఆర్ ద్వారా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నేడు రైతుల ప్రజల త్యాగమే భూ నిర్వాసితుల త్యాగంతోనే నేడు సింగరేణి సంస్థ కొన సాగుతోందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం కాలుష్య కోరల్లో కూర్క పోయిందని అభిప్రాయం వ్యక్తం చేశారు .సింగరేణి యాజమాన్యం మానవతా దృక్పథంతో ప్రభావిత గ్రామాలకు చేయూత ఇవ్వాల ని అన్నారు.అలాగే కమాన్‌పూర్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు ఐదు ఎకరాల భూమి సింగరేణి సంస్థ ద్వారా ఇవ్వాలని సింగరేణి యాజమాన్యానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు తెలియజేశారు. సింగరేణి గనులు కమాన్‌పూర్,రామగిరి, మంథని మండలాల్లో విస్తరించి ఉన్నాయని ఆయా గ్రామాలకు వెంటనే తగిన న్యాయం చేయాలని అన్నారు. కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టి వారిని ఉద్యోగాలకు తీసుకోవాలని స్పష్టం చేశారు.కోల్ కారిడార్ రోడ్డు వెంట వికలాంగులకు ఉపాధి కల్పించే చేయూతనివ్వాలని వైనాల రాజు పేర్కొన్నారు.ఇప్పటికైనా సింగరేణి అధికారులు జోక్యం చేసుకొని పూర్తి స్థాయిలో సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

# విద్యార్థి మృతి

**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 19 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన పోతరాజు రామచంద్ర (14) అనే బాలుడు మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది.రామచంద్ర పదవ తరగతి చదువుతూ వీణవంకలోని కేరళ స్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్నాడు.రామచంద్రకు చదువుపై ఆసక్తి తక్కువగా ఉండడంతో అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్లకపోవడం జరుగుతుండేది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు చదువుపై శ్రద్ధ పెట్టాలని మందలించేవారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో గత నెల19 తేదీన ఉదయం రామచంద్రను అతని అన్న పూర్ణచంద్ర వీణవంకలోని కేరళ స్కూల్‌లో డ్రాప్ చేసి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత బాలుడికి వాంతులు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.వారు అక్కడికి చేరుకుని రామచంద్రను జమ్మికుంటలోని దీక్షిత హాస్పిటల్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.తరువాత మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్లోని ఆర్.జి. హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి, అక్కడి నుంచి యశోద హాస్పిటల్, హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందిన



అనంతరం డిశ్చార్జ్ అయిన రామచంద్ర, కొద్ది రోజుల తర్వాత మళ్లీ అస్వస్థతకు గురవడంతో తిరిగి కరీంనగర్లోని ఆర్.జి. హాస్పిటల్‌లో చేర్పించారు.చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో రామచంద్ర మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై మృతుని తండ్రి భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన కుమారుడు స్కూల్ చదువుపై ఆసక్తి లేక తనంతట తానే ఏదో క్రిమిసంహారక (పురుగుల) మందు తాగి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని తెలిపారు.ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## యువతలో సామాజిక అవగాహన

# పెంపొందించేందుకు ప్రత్యేక సదస్సు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 19 :** జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యు జెండర్ స్పెసిలిస్ట్ దేవిక గారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసమానతలు ,లైంగిక వేధింపులు , ఆడపిల్లల పట్ల ఉన్న చిన్న చూపు వైఖరి గురించి అవగాహన కల్పించారు, డి సి పి యు - కౌన్సిలర్ భార్గవి గారు మాట్లాడుతూ లవ్ ఎల్లోప్మెంట్ పైన మరియు బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు, డిసిపియు - ప్రొటెక్షన్ ఆఫీసర్ గగన్ మైత్రి గారు మాట్లాడుతూ కుటుంబంలో స్నేహపూర్వక బంధాల గురించి మరియు దత్తత, అనాథ పిల్లల సంక్షేమ పథకాల గురించి మరియు స్పాన్సర్షిప్ గురించి అవగాహన కల్పించారు, మిషన్ పరివర్తన నుంచి జనార్ధన్ గారు ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రగ్స్, మత్తు పదార్థాలు వాటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మిషన్ పరివర్తన ఇంచార్జి జనార్ధన్, డి సి పి యు-ప్రొటెక్షన్ ఆఫీసర్ గగన్ మైత్రి, జెండర్ స్పెసిలిస్ట్ దేవిక, డి సి పి యు-కౌన్సిలర్ భార్గవి మరియు ఎన్ ఎస్ ఎస్ పిఓ గజ్జెల గంగాధర్,కళాశాల ఇంచార్జి క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్షరాములు, చెరుకు భూమక్క, మదాసు చంద్రమౌళి,నీరటి విష్ణుప్రసాద్, బుట్ట కవిత, జటోతు శ్రీను,అనుముల రవిచంద్ర, వెల్గంది సౌమ్య,అగోలం గౌతమి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిగా ఎన్నికైన బాల్య మిత్రునికి సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 19 :** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బాల్యమిత్రుడు ఎలగందుల నర్సింలుకు అపూర్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ బాల్య మిత్రులందరు కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం ఎల్లారెడ్డిపేటమండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో ఫౌండేషన్ అధ్యక్షులు శనిగరపు బాలరాజు,తోట వేణుగోపాల్, చకిలం మధు,బాల్య మిత్రుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మిఠాయిలు తినిపించి శుభా కాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో కొర్రి రమేష్,కొనేటి సాయిలు, ఎలగందుల నరసయ్య,అంతేర్పుల దేవయ్య,పబ్బ శ్రీనివాస్,నగు బోతు రమేష్,నాగుల శేఖర్ గౌడ్,చింత కింది శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మెట్లచిట్టాపూర్ సర్పంచ్‌కు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 19 :** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మెట్ పల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామ నూతనంగా గెలుపొందిన సర్పంచ్ సుంకెట్ అరుణ గంగాధర్ ను ఆత్మనగర్ రజక యువజన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ కమిటీ సభ్యులు,యువకులు కల్లూరి సాగర్, దినేష్, గణేష్, బింగిసాపు రాజేందర్, దొనాకంటి సాగర్, వేములవాడ గంగరాజాం, నర్సయ్య,కల్లూరి శంకర్, లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స కోసం మంత్రి అడ్లూరి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 19 :** ధర్మపురి పట్టణంలోని ముదిరాజ్ వాడకు చెందిన రాజేందర్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా రాజేందర్ ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఏఐజి వైద్యులను ఫోన్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా రాజేందర్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

### ఢిల్లీ ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో

# ఎఫ్‌సీసీఐ అంతర్జాతీయ కాన్ఫరెన్స్

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 19 :** ఢిల్లీలోని ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో నెదర్లాండ్స్‌లో స్థాపితమైన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు (డిసెంబర్ 19,20) నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భారత దయస్పోరా పాల్గొనగా, "ఇండియా దయస్పోరా : డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై జరిగిన సెషన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వాణిజ్య, నూతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వికసిత్ భారత్ -2047 రోడ్‌మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఈ దిశగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నెదర్లాండ్స్-భారత్ మధ్య బంధాలు విడదీయలేనివని పేర్కొన్న ఎంపీ, ఆ ప్రాంతంలో పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న ఎఫ్‌సీసీఐ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఎఫ్‌సీసీఐ ద్వారా దేశ అభివృద్ధికి, దేశ రుణాన్ని తగ్గించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు గర్వకారణమన్నారు. దేశంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ సంస్థ పర్యావరణ హితమైన బిల్డింగ్ మెటీరియల్, రూఫ్ సొల్యూషన్స్, సోలార్ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, సోలార్ టైల్స్‌కు యూఎస్ పేటెంట్ లభించటం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎఫ్‌సీసీఐ అధ్యక్షులు అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మెమెంటోతో సత్కరించారు. ఎఫ్‌సీసీఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఎఫ్‌సీసీఐ ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తవుతుండగా, ఈ ఏడాదితో భారత్ -నెదర్లాండ్స్ స్నేహానికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. భారత సంతతి వారిగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని అన్నారు. పెట్టుబడుల పరంగా భారత్, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రధాన గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి విధానాలను వివరించారు. అలాగే పర్యావరణహితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతమని ప్రశంసించారు. కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సముద్రాల సాయి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ బిడ్డగా ఎఫ్‌సీసీఐలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, నెదర్లాండ్స్‌లో పారిశ్రామికవేత్తగా కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారత్ - నెదర్లాండ్స్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

### అధికారుల సమన్వయంతో

## గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతం



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 19 :** అధికారుల సమన్వయంతో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను, సిబ్బందిని శుక్రవారం కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించామని తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల ఖచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా నిర్వహించినందుకుగాను జిల్లా అధికారులు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందర్భంగా, కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, బి.రాజ గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపిఓ రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ డిప్యూటి కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు మదన్ మోహన్, రేవంత్, కలెక్టరేట్ ఏవో హకీం, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీలో డా. వకుళాభరణంను


# అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**-జీఎస్టీ సంస్కరణలపై పుస్తకాన్ని రాసిన డా. వకుళాభరణం**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో సామాజిక న్యాయ దృష్టికోణంతో గ్రంథాన్ని రచించి ఇటీవల న్యూఢిల్లీలో ఆవిష్కరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. శుక్రవారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్, రైసినా రోడ్‌లోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావును మంత్రి బండి సంజయ్ సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక దృష్టికి నిదర్శనం అన్నారు. అభివృద్ధి సామాజిక న్యాయ దృష్టితో డా. వకుళాభరణం రాసిన విశ్లేషణాత్మక పుస్తకం సమాచార యుక్తంగా ఉందని, ఇందులో అయన విశ్లేషణ నిర్మాణాత్మకంగా ఉందన్నారు. అనేక కోణాల్లో జీఎస్టీ సంస్కరణల ఆకాంక్షను నిబద్ధతతో పుస్తకంలో చర్చించారని తెలిపారు. కేవలం పన్ను తగ్గింపులకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల తీసుకువచ్చేందుకు జీఎస్టీ సంస్కరణలు చేస్తున్నారని, దీన్ని స్పష్టంగా విశ్లేషించారని మంత్రి ప్రశంసించారు. ఇలాంటి రచనలు ఉపయుక్త విశేషణాత్మక రచనలు మరింతగా రావాలని అయన అన్నారు. ఈ పుస్తకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించడం సముచితమని మంత్రి బండి సంజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు.



### మల్లన్న పట్నాల వేడుకల్లో

# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 19 :**

కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లి గ్రామంలో జరిగిన మల్లన్న పట్నాలు కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు శుక్రవారం పాల్గొన్నారు. కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయతీ శాలపల్లె లో మండల భీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్ నివాసంలో మల్లన్న స్వామి వారి కల్యాణ మహోత్సవం (మల్లన్న పట్నాలు) కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకున్నారు. ఆయన వెంట టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ మాజీ సర్పంచ్ జాబు సతీష్ పల్లె నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.